నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 6, డిసెంబర్ 2023 | 16 పేజీలు


- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల ఆదేశాలు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- 193.8 మి.మీ వర్షపాతం నమోదు
- జిల్లా సగటు వర్షపాతం 8.4 మి.మీ

# స్తంభించిన జనజీవనం



2 లో..

ప్రభాతవార్త సూర్యపేట : తుఫాన్ కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. వీధులు, రహదారులన్నీ నీటితో నిండిపోయాయి. మంగళవారం ఉదయం నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు విధులకు వచ్చి వెళ్లాలంటే ఇబ్బందులు పడక తప్పలేదు. మిచౌంగ్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపడంతో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వానాకాలం ధాన్యం ఇళ్లకు, మార్కెట్‌కు చేరడంతో కొంత మేరకు రైతులు ఉపశమనం పొందారు. అక్కడక్కడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఇంకా వానాకాలం సీజన్‌లో సాగు చేసిన వరిని కొందరు రైతులు కోయాల్సి ఉంది. వర్షం రావడంతో వరి కోతలు నిలిపివేశారు.

## యాదాద్రి దేవస్థానంలో తుఫాన్ ప్రభావం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదాద్రిలో మంగళవారం తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు వర్షంలో తడుస్తూ యాదాద్రికి చేరుకున్నారు. భక్తులకు వర్షంలో చిన్న చిన్న ఇబ్బందులు తలెత్తినప్పటికీ స్వామివారిని దర్శించుకున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ఏర్పాటు చేసినటువంటి బ్యాటరీ వాహనాలలో ఆలయ అధికారులు భక్తులని ఎప్పటికప్పుడు సురక్షితంగా ఆలయానికి చేర్చారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం వర్షంలో ఆలయ అందాలను చూస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

2లో...



## యాసంగి పంటల సాగు ప్రణాళిక సాగుపై సమీక్ష

జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

యాసంగిలో పంటల సాగు ప్రణాళిక ప్రకారం రైతులకు ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో యాసంగిలో పంటలసాగు ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్ల పై వ్యవసాయశాఖ, పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, సహకారశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. యాసంగిలో జిల్లాలో **4,80,000**ఎకరాల్లో సాగు అంచనా వేసినట్లు వ్యవసాయ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

2వ పేజీలో...

## తుఫాను దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే



భువనగిరి ప్రభాతవార్త : తుపాను దృష్ట్యా రానున్న మూడు రోజులు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదేశించారు. మంగళవారం ఆయన తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు, ఇరిగేషన్, రోడ్లు భవనాల శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను కారాణంగా వర్షాలు కురుస్తున్నందున తీసుకోవాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలపై పలు ఆదేశాలు జారీ చేశారు.

2వ పేజీలో...

# ప్రాణమున్నంతవరకు ప్రజల పక్షాన పోరాడుతా





...బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు,
అండగా ఉంటా
...గెలుపు ఓటమిలు సహజం
... మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,5డిసెంబర్,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని గత రెండు పర్యాయాలు రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాణమున్నంతవరకు ప్రజల పక్షాన నిలబడుతానని అన్నారు. ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చాను, వారిని కాపాడటంలో ముందుంటానని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల నిర్ణయాన్ని శిరసావహిస్తూ అధికారంలో లేకపోయినా ప్రజల సమస్యలపట్ల పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.పార్టీ గెలుపుకోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధపడవద్దు,అధైర్యపడొద్దు అండగా ఉంటానని అన్నారు. రాజకీయంలో గెలుపు ఓటమిలు సహజం అని,ప్రజా స్వామ్యబద్దంగా ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ,పార్లమెంటు ఎన్నికలలో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, వాడిత్య రమేష్ నాయక్ ,నేనావత్ కిషన్ నాయక్, హన్మంత్ వెంకటేష్‌గౌడ్, కంకణాల వెంకట్‌రెడ్డి, ఎంపిపి వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసి కేతావత్ బాలు, మారుపాకుల సురేష్ గౌడ్, మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి ,ముత్యాల సర్వయ్య, లోకసాని తిరుపతయ్య, రమావత్ దాస్రునాయక్, రాజినేని వెంకటేశ్వర్‌రావు, వెల్లుగురి వల్లపురెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు, రమావత్ రమేష్ నాయక్, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, కేసాని లింగా, మాధవరం శ్రీనివాస్‌రావు, మునగాల అంజిరెడ్డి, రేటినేని ముత్యపురావు, నరేందర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని ఆకాంక్షిస్తూ పూజలు

**చండూరు రూరల్,5డిసెంబర్,ప్రభాతవార్త:**



కస్తాల గ్రామ కాంగ్రెస్ పార్టీ , మిత్రపక్షాల ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రిపదవి రావాలని కోరుకుంటూ చండూరు ఎఫ్ఎస్‌సిఎస్ బ్యాంకు డైరెక్టర్ కట్ట భిక్షం మంగళవారం పూజలు నిర్వహించారు.చండూరులోని శ్రీసంతాన సుబ్రమణేశ్వరస్వామి దేవాలయం వదనద 101 కొబ్బరికాయలు కొడుతూ వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కస్తాల గ్రామ ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్‌రెడ్డి ,మాజి సర్పంచ్ బొమ్మరబోయిన సైదులు ప్రైమలత, మేకల మమతా సాగర్‌రెడ్డి,వంగా రామకృష్ణ, కల్మికొండ మల్లేష్, దోనాల శ్రీనివాస్‌రెడ్డి, గంటకంపు అశోక్ , కట్టా సైదులు, గురజాల స్వామి, సిపిఐ మిత్రులు గంట నగేష్, గంట శివ, తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశంకు మంత్రి పదవి ఇవ్వాలి

...కురుపాటి గణేష్

**చండూరు,5డిసెంబర్,ప్రభాతవార్త:**

దళిత సామాజిక వర్గానికి చెందిన నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశంకు అత్యధిక మెజార్టీ ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలంటే ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ చండూరు మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ సిరుపంగి శ్రీనివాస్ మాట్లాడుతూ దళితుల ఓట్లతో గెలిచిన, దళిత నాయకుడైన వేముల వీరేశంకు మంత్రి పదవిని ఇవ్వాలని సోనియాగాంధిని కోరారు. అదేవిదంగా మల్లికార్జున కరిగేకు ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుపాటి కిరణ్, కురుపాటి కృష్ణ, ఎలవర్తి శీను , తదితరులు పాల్గొన్నారు.



# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

రోడ్లన్నీ జలమయం.. ధాన్యం కేంద్రాల్లో తడిసిన ధాన్యం

**పెన్‌పహాడ్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలోని రోడ్లన్నీ జలమయంగా మారిపోయాయి. అనేక ప్రాంతాల్లో రోడ్లు చిత్తడిగా మారిపోయవడటంతో వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు గాక, ధాన్యం మ్యాచర్ రాక ఒడ్లు నిలవడం తో కార్పెట్ సౌకర్యం లేకపోవడంతో దాన్యరాశులు తడిసి ముద్దయినాయి. వరి కోతలు ముగిసిపోవడంతో పొలాల్లో ఉన్న పశుగ్రాసం పూర్తిగా తడిసిపోవడంతో పశుగ్రాసానికి పనికిరాదని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగ్‌జామ్ తుఫాన్ రైతులకు కొంతమేర నష్టం కలిగించింది. ఇంకా కొన్ని ప్రాంతాల్లో వరి పొలాలు కొయవలసి ఉంది. వర్షాలు కారణంగా పంట పొలాలు పూర్తిగా పడిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలియజేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇండ్లు దెబ్బతినే పరిస్థితి ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావం ఇన్ని రోజులు ఉంటుందోనని పలువురు ఆందోళన చెందుతున్నారు.



## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

**నూతనకల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:**




గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ చలిగంటి నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని రైతులు వ్యవసాయ బావుల వద్ద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, విద్యుత్ స్తంభాల వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు వృద్దుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైనా పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని ప్రజలు దాటే సాహసం చెయొద్దన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినట్లతే ప్రజలు 100కు కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు.

## కష్టపడి పనిచేసిన నాయకులకు పార్టీలో ప్రాధాన్యత

**చిట్యాల, డిసెంబర్ 5,ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పక్షాన కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అభినందనలు తెలియజేశారు. పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, షేపూరి యాదయ్య, ఎద్దులపురి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, చేపూరి మారయ్య, ఏర్పుల పరమేష్, జిట్టా చంద్రకాంత్, బోడస్వామి, ఇబ్రహీం, సాగర్ గోవర్ధన్, బొబ్బల రామిరెడ్డి, జంపాల వెంకన్న, పాలశివ, కొసనంఅశోక్, జిట్టా బిక్షం, తాడూరి చంద్రం, ముబీన్, కుక్కల దిలీప్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**చిట్యాల, డిసెంబర్ 5,ప్రభాతవార్త:**



స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో ఉన్న భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు శిక్షణతో సాధన విద్యార్థులుగా మలచవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేశారు. భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు బోయ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె.కరుణాకర్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీదేవి, ప్రత్యేక ఉపాధ్యాయులు ఆవుల గీత, వరలక్ష్మి, సరిత, జాన్, ప్రవళికలు ఉన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

-స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ప్రత్యేక అధికారి, అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ జనార్ధన్

అనంతగిరి, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి, అకాడమిక్ మానటరింగ్ ఆఫీసర్ జనార్ధన్ అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకం, పాఠ్య ప్రణాళికల హ్యాండ్ బుక్, విద్యార్థుల వర్క్ బుక్ ఈ మూడింటిని వినియోగించా లన్నారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో చర్చించిన అంశాలను తరగతి గదిలో అమలు చేయాలన్నారు. తరగతివారీగా సబ్జెక్టుల వారిగా అభ్యాసన ఫలితాలను సాధించాలన్నారు. అనంతరం అధికారులను కాంప్లెక్స్ పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల నోడల్ అధికారి తల్లాడ శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



పొనుగోటి కోటయ్య, కాంప్లెక్స్ కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, మండల రిసోర్స్ పర్సన్ మహమ్మద్ హమీద్, శ్రీలక్ష్మి, సిఆర్పి వెంకటరమణ, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అమలుకు నోచని అల్పాహార పథకం

నడిగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం వేళల్లో విద్యార్థులకు అల్పాహారాన్ని అ ందించేందుకు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథక ం అమలుకు నోచుకోలేదు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది దసరా సెలవుల అనంతరం అమలు చేస్తామని ప్రకటించారు. మద్యాహ్న భోజన పథక ఏజెన్సీలు ముందుకు రాకపోవడంతో అమలు జరగడం లేదు. దీంతో అల్పాహారానికై ఎంతో ఆశతో ఎదురు చూసిన విద్యార్థులకు నిరాశే ఎదురైంది. ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందజేయాలంటే నష్టం వస్తుందనే ఉద్దేశ్యంతో ఏజెన్సీలు ముందుకు రావడం లేదని అధికారులు అంటున్నారు. అధికారులు కూడా ఏజెన్సీలను ఒత్తిడి చేయకపోవడంతో వారు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో పథక అమలు కుంటుపడింది. ఇప్పటికే మద్యాహ్న భోజన పథక బిల్లులు నెలవారీగా చెల్లించడం లేదని ఏజెన్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రేక్‌ఫాస్ట్‌కు సంబంధించి బిల్లులు కూడా సక్రమంగా వస్తాయో లేదోననే సందేహంతో అంతగా ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు, వారి ఆకలి మంటలు తీర్చేందుకు బ్రేక్‌ఫాస్ట్, మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వమైనా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని సమర్ధవంతంగా అమలుకు చర్యలు తీసుకోవాలని పలువురు ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థుల తల్లిద ండ్రులు కోరుతున్నారు.

## పట్టాభిరాముని ఆలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు క్షేత్రం ఒక వైపు, గోపలాయిపల్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ క్షేత్రం మరోవైపు ఉండి నార్కట్‌పల్లి మండలానికి ఎంతో ప్రముఖమైన పుణ్యక్షేత్రతాలుగా విరాజిల్లుతున్న మండలంలోని మాండ్ర కక్కిరేణి శివారులో ఇటీవలి నూతనంగా నిర్మితమయి ఉన్న స్వర్ణగిరి శ్రీ పట్టాభి రామాలయంలో హరిహరులకు ప్రీతికరమైన కార్తీకమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు. నూతనంగా వెలిసిన రామాలమంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని భక్తులు అన్నారు. మండలంలో ఎక్కడా లేని విధంగా శ్రీ రాముని పరివారానికి ఆలయం నిర్మించి చైర్మన్ ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మలు ఇక్కడి ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించారని అన్నారు. శ్రీ పట్టాభిరామాలయంతో పాటు ఇక్కడే శ్రీ మహాలక్ష్మి ఆలయంల కూడా నిర్మించబడిందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను పూజించి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఆంజనేయస్వామికి మకరతోరణం బహూకరణ

మునగాల, ప్రభాతవార్త:





గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామివారి యొక్క ఆలయంలో స్వామివారికి మకర తోరణం రేపాల గ్రామానికి చెందిన మాచర్ల కళ్యాణి రమేష్ దంపతులు బహుకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామివారికి మకర తోరణాన్ని బహుకరించటం చాలా సంతోషంగా ఉందన్నారు. దీనికి రూ.34వేలు ఖర్చు అయినట్లు తెలియజేశారు. అనంతరం వీరిని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ శొంఠి పరుశురామయ్య అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ.. దేవాలయముకు ఎటువంటి ఆదాయ వనరులు లేవు, కావున ప్రతి ఒక్కరు కూడా ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం: కృష్ణారెడ్డి

నూతనకల్, డిసెంబర్ 5, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఎనుమల రేవంత్‌రెడ్డిని ఎంపిక చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఏఐసీసీ అధిష్టానం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఎనుమల రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్రానికి హై కమాండ్ న్యాయం చేసిందని ఎంతో దిగువన ఉన్న కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి రాకతో అత్యధికంగా పుంజుకునేలా కృషి చేసి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో విజయ డంకా మోగించి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టితో గెలిచేలా కృషి చేశారని, టీఆర్ఎస్ ప్రబుత్వంలో రేవంత్‌రెడ్డిపై అనేక రకాల కేసులు విధించిన ఏమాత్రం బయపడకుండా పార్టీని ముందుకు తీసుకెల్లడంతో అహర్నిశలు కృషి చేసిన రేవంత్‌రెడ్డికి అదిష్టానం ముఖ్యమంత్రి పదవిని ఇచ్చి న్యాయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జటంగి గణేస్‌యాదవ్, సామ ఉపేందర్‌రెడ్డి, సాయి గణేస్, భాను, తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్‌కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త




నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నడిగూడెం జడ్పీటీసి, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘాల చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు. మంగళవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పనులు కొనసాగుతున్నందున రైతులు జాగ్రత్తలు తీసుకుని ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని టార్పాలిన్ కవర్లతో తడవకుండా కప్పాలన్నారు. కరెంట్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నందున తుఫాన్ ప్రభావానికి ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలన్నారు.

## రైతులు అవగాహన కలిగి ఉండాలి

మునగాల, డిసెంబర్ 5 ప్రభాతవార్త



రైతులు వ్యవసాయ సాగు, మందుల పిచికారీలో అవగాహన కలిగి ఉండాలని కొర్టేవా అగ్రిసైన్స్ కంపెనీ టెరిటరీ డిమాండ్ జెనరేష్ మేనేజర్ రామలింగేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని గణపవరంలో కొర్టేవా అగ్రిసైన్స్ స్టీవర్ షిప్‌డే సందర్బంగా పురుగు మందుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పురుగు మందులు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. అదే విధంగా రైతు రక్షణ కిట్ ధరించే విధానం గురించి రైతులకు తెలిపారు. పురుగు మందులను సరైన మోతాదులో పిచికారీ చేయడంతో అధిక దిగుబడులు పొంద వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి విజయమ్మ నర్సింహా రావు, మార్కెటింగ్ మేనేజర్ గురుస్వామి, కంపెనీ ప్రతినిధి వీరస్వామి, రైతులు శ్రీనివాసరెడ్డి, వీరారెడ్డి, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో 16 మి.మీ వర్షపాతం నమోదు

మునగాల, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలో 16 మీ.మీ వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో మండలంలో 16 మి.మీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. ప్రజలు ఎడతెరపి లేకుండా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు చెట్ల కింద, కరెంట్ స్తంభాల సమీపంలో, శిథిలావస్థకు చేరిన భవనాల్లో ఉండవద్దని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు.

## శివాలయంలో గోపూజ

నార్కట్‌పల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మాసోత్సవాలలో భాగంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక దీపారాధన, పరమశివునికి పంచామృతాభిషేకములు అనంతరం ఆలయ ఆవరణలో గోపూజను నిర్వహించారు. హరిహరులకు ప్రీతికరమైన మాసంలో 33 కోట్ల దేవతలకు ప్రతీక అయిన గోమాతను పూజించడం సర్వశుభకరమని ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అన్నారు. భక్తులు గోమాతకు పసుపు కుంకుమలు , పూలు సమర్పించి నైవేద్యాలు సమర్పించారు. ఆలయంలో గోమాతను పూజించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని భక్తులు అన్నారు.



# స్కూల్ గేమ్స్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

67వ యస్‌జిఎఫ్ (స్కూలు గేమ్స్ ఫెడరేషన్) తెలంగాణా రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ అండ్ సెలక్షన్స్‌ను జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ ప్రారంభించారు. 14,17 సంవత్సరాలలోపు బాలబాలికలకు నిర్వహిస్తున్న కరాటే పోటీలను నల్లగొండ పట్టణంలోని ఇండోర్ క్రీడా ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటియువతకు ఎక్కువగా క్రీడాపోటీలు అవసరమని, క్రీడాపోటీలలో పాల్గొనడం ద్వారా మాత్రమే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. తల్లిదండ్రులు చదువు మాత్రమే కాకుండా ఆటలపై కూడా బాల బాలికలను పాల్గొనే విధంగా ప్రోత్సహించాలన్నారు. కరాటేవలన వ్యక్తిగత ధైర్యంతోపాటు శారీరక దృఢత్వం అభివృద్ధి చెందుతుందని, అందువలన బాలబాలికలందరూ పాల్గొనాలన్నారు. తను కూడా ప్రతిరోజు గేమ్స్ ఆడుతానని షెటిల్, వాలీబాల్ ఆడుతానని తెలిపారు. బాలబాలికలు అందరూ ఏదో ఒక ఆటలలో పాల్గొనడం వలన శారీరక దృఢత్వం అభివృద్ధి చెందుతుందని, నేటి యువత ఎక్కువగా సెల్ఫోన్లతో టైమ్ స్పెండ్ చేస్తున్నందువలన శారీరక దృఢత్వం అనేది ఉండడం లేదు. కావున అందరూ ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్‌జిఎఫ్ సెక్రెటరీ ఉ. వాసు దేవరావు, నల్లగొండ జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి దాసోజు నరసింహ చార్యులు, మాజీ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి నర్సిరెడ్డి, అబ్జర్వర్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వి.రవీందర్, విమల, నాగరాజు, ధర్మేందర్ రెడ్డి, శంభులింగం, వెంకట్, శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బాలు, బ్రహ్మయ్య, దేవేందర్‌రెడ్డి, గఫార్, కవిత, శ్రీనివాసరావు, యాదయ్య, షరీఫ్, కరాటే కోచ్‌లు, వివిధ జిల్లాల కరాటే క్రీడాకారులు, పాల్గొన్నారు.

## వివిఎన్ అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

–సిపిఎం రాష్ట్రకమిటి సభ్యులు మల్లేష్

మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



పేద ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్వర్గీయ మల్లు వెంకట్‌నర్సింహ్మారెడ్డి నిరంతరం రాజీలేని పోరాటం చేశారని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వివిఎన్ 19వ వర్ధంతి సభ నిర్వహించారు. అనంతరం వివిఎన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్లు వెంకట్‌నర్సింహ్మారెడ్డి జీవితం అదర్శనీయమని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని, నిరంతరం ప్రజా జీవితంలో ఉండి పార్టీ బలోపేతం కోసం పాటుపడ్డారన్నారు. అయన అశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు నూకల జగదీష్‌చంద్ర, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రాంమూర్తి, వాడపల్లి రమేష్, కోడిరెక్క మల్లయ్య, సత్యనారాయణరావు, రామారావు, ఎండి ఖరీం, శ్యామ్, సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయం

–మిర్యాలగూడ ఎంపిపి సరళహన్మంతరెడ్డి

జప్తివీరప్పగూడెం(మిర్యాలగూడరూరల్), డిసెంబర్ 5 ప్రభాతవార్త



విద్యార్థులకు ఉపాధ్యాయుడు ముందుకొచ్చి చేయూతనందించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలో మండలప్రాథమిక పాఠశాల 40మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అల్లం అనంతరెడ్డి రూ.15వేలతో క్రీడా దుస్తులు అందజేయడం సంతోషకరన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పేలప్రోలు తిరుపతమ్మ, మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, చలికంటి ఎఎంసి డైరెక్టర్ యాదగిరి, శ్రావణ్, అడోతు వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

మేళ్ళచెరువు డిసెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఓపెన్‌స్కూల్ సొసైటి కోఆర్డినేటర్ పొనగండ్ల నారపరెడ్డి మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపివేసినవారు 10వ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని, 10పాస్ అయినవారు ఇంటర్‌ను ఒక సంవత్సరంలో పూర్తి చేసే అవకాశం, ఓపెన్ టెన్ ్త, ఇంటర్ అడ్మిషన్ల గడువును ఈనెల 11వ తేదివరకు పొడిగించడం జరిగిందని ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. దరఖాస్తుతోపాటు రికార్డ్‌షీట్, ఆధార్‌కార్డు, కులధృవీ కరణపత్రం, పాస్‌ఫోటో జత చేయాలన్నారు. ఇంకా వివరాలు కావలసిన వారు మేళ్లచెరువులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పలువురు ప్రధానోపా ద్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

**మేళ్ళచెరువు డిసెంబర్ 5 ప్రభాతవార్త** స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా హనుమా చాలీసాపారాయణములు, కార్తీక దీపారా ధనలు, సింధూరం తో అలంకరణ, తమలపాకులతో సహస్రనామ అర్చనలు, ఆకాశ దీపోత్సవం, విశేష అర్చనలు, అభిషేకములు అత్యంత ఘనంగా జరి గాయి. స్థానికంగా ఉన్న అన్నిదేవాలయాల్లో కార్తీక మాసోత్సవాలు, ఆకాశ దీపోత్సవములు, విశేష కార్తీకదామోదరఅభిషేకములు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమంలో శెట్టి విజయ్‌కుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణు వర్ధనశర్మ, శివధనుంజయశర్మ ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పా ల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

మునగాల, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రైతులు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏవో అనిల్‌కుమార్, ఏఈవో ఉప్పయ్యలు సూచించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల పాటు రైతులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ఆరబోసిన ధాన్యంపై జాగ్రత్తలు తీసుకుని టార్పాలిన్ పట్టాలు కప్పాలన్నారు. కోతకు వచ్చిన పంటలపై ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు తగ్గే వరకు పంట కోయవద్దన్నారు. రైతులందరూ తమ వరి పంటలకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

త్రిపురారం,5డిసెంబర్,ప్రభాతవార్త:



రసాయనిక ఎరువులు, విచక్షణ రహిత పురుగు మందుల వినియోగం భూసారాన్ని తగ్గించడంతోపాటు నేల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని స్థానిక కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక మోడల్ స్కూల్‌లో ప్రపంచ మృతికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు నేల, సాగునీటి వనరుల పరిరక్షణ వినియోగంపై అవగాహన కల్పించారు. మృతికా దినోత్సవ ప్రాధాన్యతలో భాగంగా నేల ఆరోగ్య పరీక్షల్లో రైతులు అవలంబించాల్సిన పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె. చంద్రశేఖర్, రాములమ్మ, పల్లవి, ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల , ఉపాద్యాయిని , ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కేతేపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త:

తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు, రైతులు, వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ప్రమాదాలకు దూరంగా ఉండాలి అని కేతేపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా చేశాము అని అన్నారు. ఏదైనా అత్యవసరమైతే స్థానిక పోలీసులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను పొందవచ్చు అని తెలిపినారు.

**అధిక వర్షాల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

శిథిలావస్థకు వచ్చిన నివాసలలో ఉండవద్దు, చేపల వేటకు వెళ్ళవద్దు, చెరువులు, వాగులు నిండుగా ఉన్నాయి. కావున వాటి వద్దకు వెళ్ళవద్దు. వాతావరణ తడిగా ఉన్నందున కరెంటు స్థంబాల వద్దకు వెళ్లవద్దు. సాధారణ ప్రజలు కరెంట్ రిపేర్ పనులు చేయవద్దు, వర్షం ప్రభావంతో చలి తీవ్రత ఉన్నందున పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రయాణ సమయంలో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. రోడ్లపై వర్షం నీరు చేరడం వల్ల వాహనాలు అదుపుతప్పి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. జాతీయ రహదారిపై వాహనదారులు నెమ్మదిగా వెళ్ళాలి. వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తగా ఉండాలి. పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని ఆయన తెలిపారు.

## కెసిఆర్‌ను కలిసిన పట్టణ నాయకుడు

చిట్యాల, డిసెంబర్ 5,ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమ, పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి మంగళవారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. అనంతరం సూర్యాపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించిన మాజీ మంత్రి గుంతగండ్ల జగదీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## క్షేత్రపాలకుడికి పంచామృత అభిషేకం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామిదేవాలయంలో కారీ ్తకమాసం 4వ మంగళవారంసందర్భంగా క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయ స్వామి వారిక ి పంచామృత అభిషేకం, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ, అలంకరణ సహితపూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ చైర్మన్, పాలకవర్గ సభ్యులు కంచర్ల అరవింద్, కన్నోజు జనార్ధనాచారి, రేణుక, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్ తదితర సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం


మఠంపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్య లు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకట నరసింహారెడ్డికి ఘన నివాళులు

చిట్యాల, డిసెంబర్ 5,ప్రభాతవార్త:



కమ్యూనిస్టు కార్యకర్తలను తయారు చేయటంలో వెంకట నర్సింహారెడ్డి కృషి మరువలేనిదని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో అమరజీవి మల్లు వెంకట నర్సింహారెడ్డి వర్థంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోకరెడ్డి, జిల్లా కమిటిసభ్యులు జిట్ట నగేష్, బొజ్జచిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, యస్‌ఆర్ వెంకటేశ్వర్లు, పెంజర్ల సైదులు, రాచకొండ వెంకటేశ్వర్లు, వంటెపాక వెంకటేశ్వర్లు, మల్లం మహేష్, అరూరి శ్రీను, జిట్ట సరోజ, తదితరులు ఉన్నారు.

# పెరుగుతున్న భూతాపం..తగ్గుతున్న భూసారం

### - డిఏవో రామారావునాయక్

- సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులు దృష్టి పెట్టాలి

గరిడేపల్లి,డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఆయకట్టు రైతాంగం సేంద్రియ ఎరువులు వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి డి.రామా రావు నాయక్ అన్నారు. గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి కెవికెలో ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మారుతున్న వాతావరణం దృష్టిలో ఉంచు కుని రైతాంగం రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని ఆయన కోరారు. రోజురోజుకు పెరుగుతున్న భూతాపం తగ్గుతున్న భూసారంతో వ్యవసాయంలో నాణ్యమైన ఉత్పత్తులు పొందలేకపో తున్నారని తెలిపారు. వాతావరణంలో జరిగే మార్పులకు వ్యవసాయంలో అనుసరించే విధానం ప్రధాన పాత్ర పో షిస్తుందని తెలిపారు. వీటన్నింటిని ఎదుర్కొనే ధీటైన పరిష్కారం స్వదేశీ పరిజ్ఞానంతో తక్కువ పెట్టుబడితో సేంద్రియ వ్యవసాయం ఒక్కటేనని తెలిపారు. ఇటీవల రైతులు పంటలకు విరివిగా రసాయనిక మందులను వాడకం జరుగుతుందని, ఇప్పటికైన రైతులు పరిసి ్థతులను గమనించి వ్యవసాయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సేంద్రియ వ్యవసాయంపై రైతాంగం అవగాహన పెంచుకుని ఆదిశగా వ్యవసాయాన్ని చేపట్టాలని సూచించారు. కెవికె ఇన్‌చార్జి పో గ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేష్ మాట్లాడుతు రైతులు ఒకే రకమైన పంటలను వేసుకోకుండ సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తు అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. నేల సారవంతంకోసం పంట మార్పిడి విధానాని ్న రైతులు అనుసరించాలని కోరారు. భూసార పరిరక్షణకు పాటించాల్సిన పద్దతులను ఆయన వివరించా రు. సమగ్ర పోషక యాజమాన్య పద్దతులు అవలంబిస్తు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సదస్సు లో పాల్గొన్న రైతులతో నేల పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కెవికె శా స్త్రవేత్తలు డి.ఆదర్శ్,సిఎచ్ నరేష్, ఎన్.సుగంధి, కంప్యూటర్ పోగ్రామర్ నరేష్, దేసి ఫెసిలేటర్ శంకర్‌రావు, మల్లారెడ్డి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ యువరాజ్, రైతులు నరేందర్, వెంకయ్య, లక్ష్మి, సైదమ్మ, మల్లారెడ్డి యనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అనగాష్టమి వేడుకలు

మిర్యాలగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణ సమీపంలోని రైల్వేకాలనీ వద్ద శ్రీసాయిదత్త అశ్రమంలో మంగళవారం శ్రీఅనగాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలయ కమిటి అద్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి నరేందర్‌లు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. గురుస్వామి జానకిరాముడు పర్యవేక్షణలో అనఘాష్టమి వ్రతము చేపట్టారు. పట్టణ పరిసర ప్రాంతాల నుండి మహిళలు అధికల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మట్టయ్య, సోమన్న, అంజిబాబు, శ్రీనివాస్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి చేయాలి

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి చత్రునాయక్ కోరారు. మంగళవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సముదాయ సమావేశం ప్రధానోపాదా ్యయులు బి.మధు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు సమావేశంలోఎఫ్ఎల్ఎన్ అమలుపై సమీక్ష జరిపి పాఠ్యప్రణాళికలు, పాఠ్యపుస్తకాలు, అభ్యసనదీపికలు మొదలైన విషయాలపై చరి ్చంచారు. మండల నోడల్ అధికారి పి.సత్యనారాయణరెడ్డి, పెంచికల్‌దిన్న కాంప్లెక్స్ ప్రధానోపాదా ్యయులు ఎల్.శ్రీనివాసరావు, ఆరీ ్పలు శ్రీధర్, షఫీ, సిఆర్పీలు కె.శ్రీనివాసరెడ్డి, బి.పద్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు, రేపు జరిగే ఆత్మజ్ఞాన సదస్సులో పాల్గొని తరించండి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



బుధవారం, గురువారం భూధాన్‌పోచంపల్లిలోని శ్రీమార్కండేశ్వర స్వామి వారి దేవాలయ ఆవరణంలో జరిగే ఆత్మ జ్ఞాన సదస్సులో పాల్గొని తరించాలని సదస్సు నిర్వహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రవచనాలను శ్రీశ్రీశ్రీమాతా శివానంద వారు చైతన్య తపోవన్ వివరింపనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉదయం 6 గంటల నుండి 7.20 గంటల వరకు శ్రీమధ్భవద్గీత సామూహిక పారాయణ, సాయంత్రం 4.15 గంటల నుండి 5 గటల వరకు శ్రీ లలిత సహస్ర నామ సామూహిక పారాయణ జరుగునని, ఈ నెల 7వ తేదీన అనగా గురువారం ఉదయం 10.30 గంటలకు శ్రీమాతాజీ వారికి పాదపూజ జరుగునని తెలియజేశారు. శ్రీమద్భగవద్గీతా సత్సంగ మండలి, జై గురుదేవ్ సత్సంగ మండలి, శ్రీ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం వారలచే నిర్వహించబడునని తెలియజేశారు. బుధవారం శ్రీపాండురంగ స్వామి భజన మండలి, గురువారం శ్రీశంకర మహిళా భజన మండలి వారిచే భజనలు నిర్వహించబడునని, ఈ భజనలు సాయంత్రం 5.15 గంటల నుండి 6.15 గంటల వరకు జరుగునని తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విని తరించాల్సిందిగా కోరారు.

## రెండు రోజులు మార్కెట్‌కు సెలవులు

తిరుమలగిరి 05 ప్రభాతవార్త

వాతావరణం, భారీ తుఫాను హెచ్చరికలు ఉన్నందున వ్యాపారస్తుల కోరిక మేరకు నేడు బుధవారం, గురువారం రెండు రోజుల పాటు మార్కెట్‌కు సెలవులు ప్రకటించడమైనదని వ్యవసాయ మార్కెట్ కమిటి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు ఎవరు కూడా సరుకులను తీసుకరావద్దని సరుకులు తెచ్చినచో ఆ యొక్క కమిషన్‌దారుడే బాధ్యత వహించాలని ఒకవేళ సరుకులు తెచ్చినచో ఆ యొక్క కమిషన్ దారుడి మరుసటి రోజు టెండర్ ప్రక్రియ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. తిరిగి 08వ తేదిన శుక్రవారం ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే సరుకులు అనుమతించి క్రయ విక్రయాలు జరుపుతామని ఈ విషయాన్ని రైతులు గమనించగలరని కోరారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రాజెక్ట్

### జిల్లా కలెక్టర్‌తో సహా విద్యాశాఖ అధికారుల ప్రశంసలు



**భువనగిరి ప్రభాతవార్త:** 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్(ఎన్సిఎస్సి)లో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలో జిల్లాలోని తుర్కపల్లి మండలంలో గల జెడ్పిహెచ్ఎస్ ముల్కలపల్లి పాఠశాల విద్యార్థిని భూక్య సలోని, గౌడ్ టీచర్ పి.కళ్యాణి సమక్షంలో రూపొందించిన వాడిపడేసిన సిగరేట్ పీకతో కాలుష్యం పీక నొక్కుదాం అనే ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపికయింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రెటరీ మారుపాక నగేష్, విద్యాశాఖ జేడీ మదన్మోహన్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) జి.వీరారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ అభినందించారు.



## యాదాద్రీషుని సన్నిధిలో బంగారు గోపురం పనులు ప్రారంభం



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా స్వామివారి దివ్య విమాన రాజగోపురానికి బంగారు తాపడంతో గోపురం చేయుటకు గాను భక్తుల నుండి విరాళంగా వచ్చినట్టి వంటి బంగారంతో బంగారు గోపురం పనులు ప్రారంభించారు. ఆ పనులలో భాగంగా దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడానికి గాను ప్రస్తుతం కాపర్ మౌల్డింగ్ వర్క్ పూర్తి కావచ్చింది. ఇట్టి పనులకు గాను 10,680 కేజీల టీవీకాపర్ వినియోగించబడినది.కాపర్ పనులకు రూ.5.40కోట్లు వ్యయం కాబడినదని యాదాద్రి ఆలయ కార్య నిర్వహణ అధికారి గీతారెడ్డి తెలిపారు.

## పురుగుమందుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పురుగుమందుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రీజినల్ డిమాండ్ జనరేషన్ మేనేజర్ పరమేశ్వర్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. పురుగుమందులు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. అలాగే రైతులకు రక్షణ దుస్తులు ధరించే విధానం చెప్పడం జరిగింది. పురుగు మందులను సరైన మోతాదులో వాడటం పట్ల అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎంప్లాయిస్ మార్కెట్ ఇగ్నిషన్ ఎగ్జిక్యూటివ్ మహేష్, ఎండిఓ గణేష్, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు అనిత, కమల, కుమారి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాట యోధుడు కటకం అంజన్న 43వ వర్ధంతి

-ఘనంగా నివాళులర్పించిన న్యూడెమోక్రసీ నేతలు



**రాజాపేట ప్రభాతవార్త :** భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం, దున్నేవానికి భుమి దక్కాలని పీడత ప్రజల కోసం పోరాడి అమరత్వం పొందిన కామ్రేడ్ కటకం అంజన్న త్యాగం వెలకట్టలేనిదని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవెయ్య అన్నారు. రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మంగళవారం భూ పోరాట యోధుడు కామ్రేడ్ కటకం అంజన్న 43వ వర్ధంతి సందర్భంగా సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ.. ఆలేరు ప్రాంతంలో పీడిత ప్రజల కోసం చివరి వరకు పోరాటం నడిపిన గొప్ప నాయకుడని భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాటం చేసిన నాయకుడని కొనియడారు. కామ్రేడ్ కటకం పోరాటం చూసి ఓర్వలేని భూస్వామ్య పెతం దారి గుండాల కామ్రేడ్ అంజన్నను కోర్టు వాయిదా మీద నల్లగొండకు వెళుతున్న సందర్భంగా ఒంటరిగా చూసి హతమార్చారని అంజన్నను హతమార్చిన అంత మాత్రాన పోరాటం ఆగుతుందని చూసిన వారి కలలు కలలుగానే మిగిలాయని అన్నారు. కావున అంజన్న అందించిన స్ఫూర్తితో నేటికి నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ముందుగా అమరవీరుల స్తూపం వద్ద పూలమాలవేసి అరుణ పతాకాన్ని ఎగురవేసి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు, టంగుటూరి సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, రఘునాధపురం న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి ఎర్ర మల్లేష్, నాయకులు బరిగే రాములు, ఉచ్చంతల మల్లేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నమిలలో పెన్షన్ డబ్బులు చెల్లింపు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం నమిల గ్రామంలో కాజేసిన పెన్షన్ డబ్బులను మంగళవారం పంచాయతీ కార్యదర్శి, పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి ఇద్దరు లబ్ధిదారులకు అందజేశారు. వార్త దినపత్రికలో ప్రచురితమైన పెన్షన్ డబ్బులు మాయం. కాజేసిన పంచాయతీ కార్యదర్శి పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి డబ్బులు చెల్లించాలంటూ వృద్ధుల నిరసన వార్తకు అధికారులు స్పందించగా వెంటనే లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి కాజేసిన పెన్షన్ డబ్బులను అందజేశారు. ఈ విషయంపై తమ డబ్బులను పొందిన లబ్ధిదారులు వార్త దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## ఎస్సీ 57 ఉపకులాల పక్షాన బీర్ల ఐలయ్యకు అభినందనలు

-రాష్ట్ర కన్వీనర్ పశుపతి పిల్లుట్ల



**రాజాపేట ప్రభాతవార్త:** ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన బీర్ల ఐలయ్యకి రాష్ట్ర ఎస్సీ 57 ఉపకులాల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా ఉన్నత పదవులు నిర్వహించాలని కోరుతూ తన గెలుపు కోసం మద్దతుగా నిలబడిన ఆలేరు నియోజకవర్గం ఎస్సీ ఉపకులాల ప్రజలకు రాష్ట్ర ఉపకులాల కన్వీనర్ పిల్లుట్ల పశుపతి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఉన్న చింధు కళాకారులు ప్రాచీన సంప్రదాయ కళలను వారి కుటుంబాలకు బాసటగా అభివృద్ధిలో తోడుగా ఉండి ఈ ఉపకులాల ప్రభుత్వ పథకాలు అందించెలా కృషి చేస్తారు అని, అదే విధంగా కళా భవనం నియోజకవర్గంలో ఏర్పాటుతో పాటు బుడిగ జంగాలు, బైండ్ల, డెక్కలి, మొచి తదితర ప్రజల అభ్యున్నతికై అనేక అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల రాజలింగం, కార్యదర్శి మంగేశ్, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, గడ్డం శ్రీనివాస్, వెంకటేష్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం



**భువనగిరి ప్రభాతవార్త:** హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై భువనగిరి పట్టణ సమీపంలో వెలసి భక్తుల కోరికలను తీరుస్తూ ప్రతిరోజు వేలాదిమంది భక్తుల పూజలు అందుకుంటున్న రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం అంగరంగ వైభవంగా మంగళవారం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి వందల మంది భక్తులు తరలివచ్చారు. డప్పు వాయిద్యాల మధ్య శివసత్తులు శిగాలు ఊపుతుండగా భక్తులు బోనాలతో ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.

## కాంగ్రెస్ గెలుపు భువనగిరి అభివృద్ధికి మలుపు



**భువనగిరి ప్రభాతవార్త:** 38 సంవత్సరాల అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎగరవేసి చరిత్ర సృష్టించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టా మల్లారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా అనిల్ కుమార్ రెడ్డి గెలవడంతో భువనగిరి అభివృద్ధి నలువైపులా జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనిల్ కుమార్ రెడ్డి గెలుపుతో ఆనందం వ్యక్తం చేస్తూ బొమ్మాయిపల్లి, టీచర్స్ కాలనీలో మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, నరేష్, మధు, బిక్షపతి, అజయ్, మహేందర్, విష్ణు, అరుణ తదితరులు పాల్గొన్నారు.